www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

శనివారం | 03 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08


# జీరో బిల్లింగ్ జోరు దందా

### వస్త్ర వ్యాపారంలో 'జీరో' దందా"

### "పాత మాలుకు కొత్త ఆఫర్ల ముసుగు"

### బిల్లింగ్‌పై అనుమానాలు పట్టించుకోని అధికారులు

### 50, 60 శాతం తగ్గింపు ఒకటి కొంటే మరొటి ఉచితం

### కూపన్లు, నజరానాల పేరుతో కస్టమర్లకు గాలం



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల కేంద్రంలో వస్త్ర వ్యాపారం రోజురోజుకూ విస్తరిస్తోంది. హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు కలిపి 50కి పైగా ఉండగా.. వారసంతల్లో తిరుగుతూ వస్త్రాలు విక్రయించే వ్యాపారుల సంఖ్య కూడా గణనీయంగానే ఉంది. ఈ నేపథ్యంలో వస్త్ర విక్రయాల్లో బిల్లింగ్ విధానం, జీఎస్టీ చెల్లింపులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెళ్లిళ్లు, పండుగల సమయంలో వస్త్ర విక్రయాలు భారీగా జరుగుతున్నా.. ప్రతి విక్రయానికి జీఎస్టీ బిల్లు ఇస్తున్నారా' ..మిగతా 2లో

# జర్నలిస్టులకు ఇళ్ల భరోసా

### స్థలాలు ఉంటే ఇందిరమ్మ ఇళ్లు

### స్థలాలు లేనివారికి ఇంటి స్థలాలు

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి:** పినపాక నియోజక వర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే ..మిగతా 2లో



# ఆధ్యాత్మికత దాత!

### "గాంధీ" జ్ఞాపికగా ఆలయానికి చోటు!!

### దాతృత్వం పరిమళించిన వేళ

### పోలీస్ రామయ్య ఉదారత

### శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి రెండు ఎకరాల భూదానం

### గుడిబండలో రామయ్యకు అభినందనల వెల్లువ



**కోదాడ, అక్షిత ప్రతినిధి:** ఆధ్యాత్మికతకు తోడుగా సేవా భావాన్ని చాటుతూ గుడిబండ గ్రామానికి చెందిన ఒక పోలీసు ఎరగాని రామయ్య కుటుంబం సీతారామాంజనేయ స్వామి దేవాలయానికి భూమిని దానం చేసింది. కీర్తిశేషులు ఎరగాని గాంధీ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సులోచన, కుమారులు ఎరగాని రామయ్య, రమేష్‌లు రెండు ఎకరాల మూడు కుంటల భూమిని ..మిగతా 2లో

# పేదింటి స్వంతింటి కల సాకారం

### ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, అక్షిత న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల, మిడ్జిల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు గుడిసెల పట్టాలను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఏళ్లుగా గుడిసెల్లో, సరైన గృహ వసతి లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు ఇంటి స్థలాల ..మిగతా 2లో





# అప్రకటిత కోతలు అల్లాడుతున్న అన్నదాతలు

### లో వోల్టేజ్ దాటికి కాలుతున్న మోటార్లు

### అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని రైతుల డిమాండ్

**రాయపర్తి, అక్షిత ప్రతినిధి :** పగలు రాత్రి తేడా లేకుండా వేలాపాలలేని విద్యుత్ కోతలు తీవ్రమైన లో వోల్టేజ్ సమస్యలు రైతుల పాలిట శాపంగా మారాయి. మండలంలోని పెరికేడు గ్రామంలో అప్రకటిత కరెంటు కోతలతో రైతులు ..మిగతా 2లో



## జర్నలిస్టులకు ఇళ్ల భరోసా

మొదటి పేజీ తరువాయి...

(ఐజేయూ) పినపాక డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాయం వెంకటేశ్వర్లును జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఇళ్ల స్థలం ఉన్న జర్నలిస్టులకు రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇళ్ల స్థలం లేని జర్నలిస్టుల విషయాన్ని సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఏజెన్సీ ప్రాంత నిబంధనలకు అనుగుణంగా అర్హత ఉన్న వారికి ఇంటి స్థలాల కేటాయింపునకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరేలా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయమని పాయం వెంకటేశ్వర్లు అన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి, తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పినపాక ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ అధ్యక్షుడు పిండిగా వెంకట్, జిల్లా ఉపాధ్యక్షుడు మార్త శ్రీనివాసరావు, డివిజన్ ఉపాధ్యక్షుడు మహేష్ రెడ్డి, కోశాధికారి సనప భరత్, సహాయ కార్యదర్శి కనుకు రమేష్, సీనియర్ నాయకులు ఈరెల్లి కిషోర్, మల్లిడి భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు బిల్లా నాగేందర్, తోట అశోక్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కార్యదర్శి జిన్నే ఉపేందర్, కోశాధికారి రవి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి వెంకట్ , పాత్రికేయులు పాల్గొన్నారు.

## పేదింటి స్వంతింటి కల సాకారం

మొదటి పేజీ తరువాయి...

పట్టాలు అందించడం ద్వారా వారికి భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గుడిసెల పట్టాలు పొందిన లబ్ధిదారులు త్వరలోనే పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టుకుని ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆధ్యాత్మికత దాత!



మొదటి పేజీ తరువాయి...

దేవాలయానికి భూదానం చేసి, ఆలయ కమిటీకి పెద్దల సమక్షంలో సంబంధిత పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలువురు దాతలను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణరెడ్డి ,జిల్లా గ్రంధాలయ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఎక్స్ డిసిసి చైర్మన్ పాండురంగారావు, శ్రీనివాసరావు, కోదాడ పిఏ సిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి కమిటీ అధ్యక్షులు యరగని లక్ష్మయ్య, సర్పంచ్ మందులు నాగయ్య, తుమాటి నాగిరెడ్డి , ఇర్ల నరసింహారెడ్డి, చింత మాధవరెడ్డి ,ఆత్కూరి రాంబాబు, పులి వెంకటేశ్వర్లు, ఓరుగంటి రాధాకృష్ణారెడ్డి, కుక్కడపు సైదులు, చింతా వెంకట్ రెడ్డి, బెజవాడ నర్సిరెడ్డి, కుక్కడపు నాగరాజు, పులి రాజా, పులి గామయ్య, ఎండి హసన్ ఆలీ, సిద్దయ్య గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా దాతలను పూలమాల సాలువలతో ఘనంగా సన్మానించారు.

# జీరో బిల్లింగ్ జోరు దందా

మొదటి పేజీ తరువాయి...

అన్న సందేహాలు వినిపిస్తున్నాయి. కొందరు వ్యాపారులు నగదు లావాదేవీలను పూర్తిస్థాయిలో నమోదు చేయకుండా 'జీరో బిల్లింగ్' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే వీటిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ జరగాల్సి ఉంది.



**"తయారీ.. విక్రయాల లెక్కలెక్కడ"**

కొన్ని దుకాణాల్లో గార్మెంట్స్ వస్తువులను తయారు చేయించి విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఎంత సరుకు తయారవుతోంది.. తయారీదారులకు ఎంత చెల్లిస్తున్నారు.. ఎంత మొత్తానికి విక్రయిస్తున్నారు.. తదితర వివరాలు లెక్కల్లో నమోదవుతున్నాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తయారు చేయించిన సరుకును మార్కెట్‌లో విక్రయిస్తూ తెల్లకాగితాలపై బిల్లులు ఇస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. గతంలో చొప్పదండిలోని కొన్ని వస్త్ర దుకాణాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించినప్పుడు సరుకు నిల్వలు, వివరాల నమోదుపై అభ్యంతరాలు వ్యక్తమైన సందర్భాలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఆరోపణలపై సంబంధిత శాఖలు తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

**"పాత మాలుకు కొత్త ఆఫర్ల ముసుగు"**

ఏళ్ల తరబడి విక్రయించకుండా మిగిలిపోయిన వస్త్రాలను 'డెడ్ స్టాక్'గా పేర్కొంటారు. ఇలాంటి సరుకును విక్రయించేందుకు పండుగల వేళ ప్రత్యేక ఆఫర్ల పేరుతో ప్రచారం చేయడం సాధారణంగా కనిపిస్తోంది. చొప్పదండిలోనూ దసరా పండుగకు ముందు 50 శాతం, 60 శాతం తగ్గింపు 'ఒకటి కొంటే మరొకటి ఉచితం' వంటి ప్రకటనలు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి.

ఆఫర్ల వెనుక నిజంగా ఎంత తగ్గింపు ఉంది" అసలు ధర ఎంత" ఆఫర్ ధర ఎంత" వస్త్రం పాతదా.. కొత్తదా" వంటి విషయాలను వినియోగదారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఆఫర్ల బోర్డులు, భారీ ప్రచారాన్ని చూసి కొనుగోలు చేస్తే తర్వాత ధర, నాణ్యత విషయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వినియోగదారులు చెబుతున్నారు.

**కూపన్లు.. నజరానాల పేరుతో మరో ఎత్తుగడ"**

వేల రూపాయల విలువైన వస్త్రాలు కొనుగోలు చేస్తే కూపన్లు, నజరానాలు ఇస్తామంటూ కొన్ని దుకాణాలు ప్రచారం చేస్తున్నట్లు సమాచారం. కూపన్లను ఒకటి రెండు రోజుల్లోనే కాకుండా పండుగ పూర్తయ్యే వరకు.. మరికొన్ని సందర్భాల్లో నెల, రెండు నెలల గడువుతో కొనసాగిస్తున్నారన్న చర్చ జరుగుతోంది.

ఇలాంటి ఆఫర్లలో అసలు ప్రయోజనం వినియోగదారుడికా" వ్యాపారికా" అన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది. ఆఫర్ పేరుతో వినియోగదారులను ఆకర్షించి పాత స్టాక్‌ను విక్రయిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**" షోరూం ఫుట్‌పాత్ ధరల మధ్య తేడా"**

ఫుట్‌పాత్‌పై విక్రయించే వస్త్రం తక్కువ ధరకు.. అదే తరహా వస్త్రాన్ని షోరూంలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారన్న అభిప్రాయాలు వినియోగదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. మెరుపులు, ఆకర్షణీయమైన అలంకరణలు, భారీ ప్రచారంతో వస్త్రాలపై ఆసక్తి పెంచుతున్నారని వారు అంటున్నారు. వస్త్రం నాణ్యత, తయారీ తేదీ, బ్రాండ్, ధర, బిల్లు తదితర అంశాలను పరిశీలించకుండా కేవలం ఆఫర్లను చూసి కొనుగోలు చేయడం వల్ల వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉందని పలువురు సూచిస్తున్నారు.

**"అధికారులు దృష్టి సారించాలి"**

వస్త్ర వ్యాపారం విస్తరిస్తున్న నేపథ్యంలో జీఎస్టీ బిల్లుల జారీ, సరుకు నిల్వలు, కొనుగోళ్లు, విక్రయాల లెక్కలు, ఆఫర్ల పేరుతో జరుగుతున్న ప్రచారం తదితర అంశాలపై సంబంధిత శాఖలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వినియోగదారులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమా.. కాదా అన్నది అధికారుల తనిఖీలతోనే తేలాల్సి ఉంది. అదేవిధంగా వినియోగదారులు కూడా వస్త్రాలు కొనుగోలు చేసే సమయంలో ధర, నాణ్యత, బిల్లు, ఆఫర్ నిబంధనలు తదితర అంశాలను పరిశీలించి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంది. చిన్న వ్యాపారులపై ప్రభావం పడకుండా, వినియోగదారులకు పారదర్శకంగా వ్యాపారం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# అప్రకటిత కోతలు అల్లాడుతున్న అన్నదాతలు

మొదటి పేజీ తరువాయి...

అల్లాడిపోతున్నారు. పంటలు చేతికి వచ్చే కీలక సమయంలో సాగునీరు అందడం లేదని రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. లో వోల్టేజ్ దాటికి మోటార్లు కాలిపోతున్నాయని, సరైన సమయంలో సాగు పనులు ముందుకు సాగక రైతులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. పొలాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో పొలాల వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెపాసిటీకి మించి కనెక్షన్లు ఉండటం, పాతబడిపోయిన ట్రాన్స్ఫార్మర్లను మార్చకపోవడంతో సమస్య జటిలమవుతుంది.

**ఇప్పటికైనా అధికారులు స్పందించాలి**

పేరికేడులో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ సామర్థ్యాన్ని పెంచాలని విద్యుత్ కోతలను నివారించి, లోవోల్టేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంటలు చేతికొచ్చే వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, నిర్లక్ష్యం కొనసాగితే తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతుల కష్టాలను




తొలగించాలని కోరుతున్నారు. స్థానిక ఏఈ దృష్టికి విద్యుత్ సమస్యను తీసుకుపోగా త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అన్నారు

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# ఆర్‌టిఐ కమిటీ సభ్యుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** సమాచార హక్కు చట్టం--2005ను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం, సమాచార హక్కు చట్టం అమలుకు సంబంధించి జిల్లా స్థాయిలో సమన్వయం, పర్యవేక్షణ, అమలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను నామినేషన్ రొటేషన్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన ఆసక్తి, అర్హత కలిగిన ఆర్‌టిఐ కార్యకర్తలు జిల్లా స్థాయి సమన్వయ కమిటీలో సభ్యులుగా సేవలందించేందుకు తమ దరఖాస్తులను ప్రజా సమాచార అధికారి / జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాలలో ఈ నెల 6వ తేదీ లోగా వ్యక్తిగతంగా సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా ఇద్దరు ఆర్‌టిఐ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా నామినేట్ చేయడం జరుగుతుందని, జిల్లాలోని ఆర్‌టిఐ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

## నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

### అహింసా మార్గంలోనే దేశానికి స్వాతంత్ర్యం. మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరపాలక సంస్థ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగర ప్రథమ పౌరులు, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పలువురు అధికారులు నగరపాలక సంస్థ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ అందించిన సేవలు ఆదర్శం అని కొనియాడారు. అహింసను ఆయుధంగా సత్యమే మార్గంగా కోట్లది మంది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గొప్ప మహనీయులన్నారు. సత్యం, అహింసలనే శక్తివంతమైన ఆయుధాలుగా మలుచుకుని, బ్రిటిష్ పాలన పై పోరాడి భారతదేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. రైతుల హక్కుల కోసం చంపారన్ సత్యాగ్రహం, బ్రిటిష్ వస్తువులు, సంస్థల బహిష్కరణ కొసం సహాయ నిరాకరణ ఉద్యమం, బ్రిటీష్ వారు దేశం విడిచి వెళ్లాలని క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఉప్పు సత్యాగ్రహం దండి మార్చ్ లాంటి ఎన్నో పోరాటాలు నేటికి సజీవ సాక్ష్యాలుగా నిలిచాయన్నారు. ప్రతి ఏటా గాంధీ జయంతిని అహింసా దినంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను నేటితరం, భావితరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఆయన చూపిన మార్గాలు కేవలం దేశానికే కాకుండా, ప్రపంచ రంగానికి ఆదర్శప్రాయంగా నిలిచాయన్నారు. గాంధీజీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవరచుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డిప్యూటీ కమీషనర్లు ఖాధర్ మొహియుద్దీన్, వేణు మాధవ్, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, ఏఈ సతీష్, క్యాషియర్ వెంకటేష్, ఉద్యోగులు అఖిల్, రాకేష్, సతీష్, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు...

### సత్యం, అహింసా మార్గాలే నేటి తరానికి ఆదర్శం...

### ఎల్. రాంచందర్‌రావు



**లోకేశ్వరం,అక్టోబర్ 2 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గాంధీ విగ్రహ దాత ఎల్. రాంచందర్‌రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎల్. రాంచందర్‌రావు మాట్లాడుతూ..జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాలు నేటి తరానికి ఎప్పటికీ శిరోధార్యమని, ఆదర్శప్రాయమని కొనియాడారు. కేవలం స్మరించుకోవడమే కాకుండా, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టడమే మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత గాంధేయ స్ఫూర్తిని తమ జీవితంలో అలవరచుకుని, సమాజ అభ్యున్నతికి, దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎల్. వెంకటేశ్వర్‌రావుతో పాటు పలువురు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళు లర్పించారు...

## గాంధీజీ చూపిన మార్గంలో నడవాలి..

### చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన సోమిడి గౌడ సంఘం అధ్యక్షుడు బొల్లికొండ యాదగిరి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమిడి గౌడ సంఘం అధ్యక్షుడు బొల్లికొండ యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బొల్లికొండ యాదగిరి మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశానికి సత్యం, అహింస, శాంతి, ఐక్యత మార్గాలను చూపించిన మహనీయుడని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలమనే నమ్మకాన్ని గాంధీజీ దేశ ప్రజల్లో కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబురావు, రాంకీ, శేఖర్ చిరంజీవి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం: కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, అక్టోబర్ 2 :** గాంధీజీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకమని, సత్యం, అహింస, శాంతి, సహనం వంటి గాంధీజీ ఆశయాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం ఉప్పల్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్ వార్డు కార్యాలయ ఆవరణలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గాంధీజీ దేశానికి అందించిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను నాయకులు స్మరించుకున్నారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు గాంధీజీ చేసిన పోరాటం, ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన విధానం, ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని నాయకులు అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛత, సామాజిక బాధ్యత, పేదల సంక్షేమం, సమానత్వం వంటి అంశాలపై గాంధీజీ చూపిన మార్గం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్, చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు, పార్టీ అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గాంధీజీకి ఘన నివాళులర్పించి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన పడకల్ గ్రామ సర్పంచ్ దోకురి సునీత ప్రభాకర్ రెడ్డి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: తలకొండపల్లి మండలం పడకల్ గ్రామం లో భారత స్వాతంత్ర్య సమరయోధుడు,జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సునీత ప్రభాకర్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సునీత ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ అందించిన అహింస,సత్యం,శాంతి మార్గాలు నేటి సమాజానికి, ఎంతో మార్గదర్శకం.గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరి జీవితంలో అలవరచుకోవాలి. సమాజంలో,సత్యం అహింసా శాంతి ప్రజా సేవకు ప్రజలు నాయకులు నిబద్ధతతో కృషి చేయడమే గాంధీజీకి మనం ఇచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో విభీజీ రామ్ జల జీవన మిషన్ పై గ్రామసభ నిర్వహించి పలు విషయాలను గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్ గ్రామపంచాయతీ సెక్రెటరీ రమాదేవి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై మహిళకు అవగాహన

### కామగిరిలో ఇంటింటికి బుట్టలు పంపిణీ



ఇచ్ఛోడ అక్షిత న్యూస్: చెత్తను రోడ్లపై వేయకూడదని కామగిరి సర్పంచ్ నిమ్మల సుప్రియ అన్నారు. మహా త్మా గాంధీ జయంతి పురస్కరించుకుని శుక్రవారం వివిజి రాంజీ గ్రామ సభ నిర్వహించి తడి, పొడి చెత్త గురించి మహిళలకు అవగాహన కల్పించారు. చెత్తను వేరు చేసి పర్యావరణాన్ని కాపాడుకుందామని పేర్కొ న్నారు. అనంతరం ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ విజయకాంత, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి అజార్, క్షేత్ర స్థాయి అధికారి సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ చూపిన మార్గంలో నడవాలి..

### దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలి

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి



కాజీపేట, అక్షిత ప్రతినిధి: మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్లు చాహత్ బాజ్‌పాయ్, సత్య శారదలతో కలిసి ఎమ్మెల్యేలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ దేశానికి సత్యం, అహింస, శాంతి, ఐక్యత మార్గాలను చూపించిన మహనీయుడని అన్నారు. ప్రజలందరూ ఐక్యంగా ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలమనే నమ్మకాన్ని గాంధీజీ దేశ ప్రజల్లో కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

### కోతిరాంపూర్ లో గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ అక్షిత బ్యూరో: అహింసను ఆయుధంగా,సత్యమే మార్గంగా కోట్లాదిమంది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన గొప్ప మహనీయులు మహాత్మాగాంధీ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నగరంలోని కోతిరాంపూర్ వద్ద గాంధీ విగ్రహానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, పలువురు కార్పొరేటర్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్బంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి అన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చేసిన సేవలు ఆదర్శనీయమన్నారు. సత్యం, అహింస, సహనం, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువలను ఆచరించి వాటి శక్తిని ప్రపంచానికి చాటిన గాంధీ జీవితం యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. చంపారన్ సత్యగ్రహం, బ్రిటిష్ వస్తువులు, సహాయ నిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం లాంటి ఎన్నో పోరాటాలు దేశానికి ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపి కార్పోరేటర్లు, వైశ్యసంఘ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేసిన "శ్రీ చైతన్య"

### గాంధీ జయంతి రోజున సైతం పాఠశాల ఓపెన్

### చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్





వలిగొండ/ అక్షిత న్యూస్: గాంధీ జయంతి రోజున అన్ని మూసి ఉంటే ఆ పాఠశాల మాత్రం ఓపెన్ అంటున్న వలిగొండ మండల కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య విద్యా సంస్థ భారత జాతి యావత్తు అక్టోబర్ 2న గాంధీ జయంతిని నిర్వహిస్తుంటే వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యా సంస్థ గాంధీ జయంతిని అవమాన పరుస్తూ పాఠశాలను నిర్వహిస్తు ప్రభుత్వ నిబంధనలను విద్యా ప్రమాణాలను పాటించకుండా తనదైన శైలిలో ప్రిన్సిపల్ వ్యవహరించడం పలువురు విద్యార్థి తల్లిదండ్రులను ఆందోళన గురవుతున్నారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి స్వతంత్ర సమరయోధుల త్యాగాలను నేర్పించాల్సిన విద్యాలయాలే వారి జయంతి మర్చిపోయి పాఠశాల నిర్వహిస్తుండడం శోచనీయం. ఇట్టి విషయం బయటికి పొక్కడంతో వెంటనే పాఠశాలలోనే విద్యార్థులను ఉపాధ్యాయులను బయటకు పంపించేసి తాళాలు వేశారు. ఈ విషయమై పాఠశాలకు మీడియా ప్రతినిధులు వెళ్ళగానే హుటాహుటిన విద్యార్థులను బయటికి పంపియడం గమనార్హం. గతంలో కూడా ఇలాంటి సంఘటనలు ఎన్నో ఈ విద్యాలయంలో చోటుచేసుకున్నాయి. వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## వేపూరు గ్రామంలో బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీ సమావేశం

### బాల్య వివాహాలు జరగని గ్రామంగా తీర్చిదిద్దుదాం

### వేపూరు గ్రామ సర్పంచ్ నాగరాజు



కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి మండల పరిధిలోని వేపూరు గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ పి నాగరాజు. అధ్యక్షతన నిర్వహించిన బాలల సంక్షేమం మరియు రక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామంలో18 సంవత్సరాలలోపు బాలికలకు, 21సంవత్సరాలలోపు బాలురకు వివాహాలు చేయడం చట్టరిత నేరం. ఇలా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ఎక్కడ కూడా బాల్య వివాహాలు జరగకుండా గ్రామపంచాయతీ తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా 18 సంవత్సరాల లోపు బడి బయటి డ్రాపోటు, మరియు బాల కార్మికులు ఉండరాదని ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా ఆడపిల్లలపై లైంగిక వేధింపులు చేస్తే ఏడు సంవత్సరాలు జైలు శిక్ష తో పాటు జరిమాన కూడా జరుగుతుందన్నారు. ప్రతినెలా ఈ సమావేశం జరుగుతుంది. బాలల హక్కుల గురించి చర్చించడం. ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగరాజు, ఉప సర్పంచ్ కృష్ణయ్య,అంగన్వాడీ టీచర్ మాధవి,పంచాయతీ కార్యదర్శి మూనహార చారి,ఆశ కార్యకర్త నవనిత, పాఠశాల హెచ్ఎం వాసుదేవుడు, జిపిఓ విష్ణు,యువజన సంఘం నేతలు నరేష్,బాలల సభ్యులు సాత్విక గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఇందిరమ్మ.గ్రామ పెద్దలు హనుమంతరావు, బాలల తల్లిదండ్రులు వెంకటేష్, కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి చిన్నారుల ఆరోగ్యకర ఎదుగుదలకు, ‘తొలిముద్ద’ దోహదం

### కల్వకుర్తిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారి ఆరోగ్యకరమైన ఎదుగుదలకు తోడ్పడే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ‘తొలిముద్ద’ కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని 7వ వార్డు హరిజనవాడ కాలనీలోని 2వ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, డీఆర్‌ఓ పాండుతో కలిసి ఎంపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

తొలిరోజు అంగన్వాడీ చిన్నారులకు కిచిడీ, ఉప్మా, ఉడకబెట్టిన గుడ్లను అందించారు. చిన్నారులకు రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాలను అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.



ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ...., చిన్నారుల పోషణ అనేది భవిష్యత్ తరాల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశమన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పోషకాహార కార్యక్రమాలు ప్రతి అర్హుడైన చిన్నారికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడీల నుండి ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం కార్యక్రమాలను అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ సందర్భంగా తెలిపారు.

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ......, పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కార్యక్రమం పూర్తి ప్రయోజనం అందేలా స్థానికంగా అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై తల్లిదండ్రుల్లో కూడా అవగాహన పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించే కేంద్రాలుగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ...., ‘తొలిముద్ద’ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అందించే ఆహారం నాణ్యత, పరిమాణం, మెనూ అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆహార పదార్థాల నిల్వ, తయారీ, పంపిణీ ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, పోషక స్థాయిని గుర్తిస్తూ అవసరమైన సేవలను అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారులకు ఇంటి వద్ద కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ ల్లో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల సంబంధిత శాఖల అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# డిపిఆర్ఓ తీరు మారకపోతే ఖబార్ధార్..!

### ఇటు కలెక్టర్, అటు కమీషనర్ లను సైతం తప్పుదోవ పట్టిస్తున్న వైనం

### జర్నలిస్ట్ హక్కులను కాలేరాస్తే ఊరుకునేది లేదు

### అధికారి తీరుతో మారుమూల, ఏజెన్సీ ప్రాంత జర్నలిస్ట్ లకు తీరని అన్యాయం

### టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. విజయ్ కుమార్, సురేష్ కుమార్





**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి తీరు, వ్యవహారం వల్ల మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హత గల జర్నలిస్టులు తీరని అన్యాయానికి గురవుతున్నారని అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇటు జిల్లా ఉన్నతాధికారులను అటు రాష్ట్రస్థాయి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని టీయూడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరావు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈ విజయ్ కుమార్ సురేష్ కుమార్లు మండిపడ్డారు. శుక్రవారం ఐజేయు జర్నలిస్టు సంఘం పిలుపుమేరకు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా నుండి అంబేద్కర్ కూడలి వరకు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం గాంధీ పార్క్ వరకు శాంతియుత ర్యాలీ చేపట్టారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జిల్లాలోని జర్నలిస్టులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హతగల జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు రాకుండా జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి డిపిఆర్ఓ కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు. నిబంధనల మేరకు అర్హతలు ఉన్న జర్నలిస్టులకు సైతం ఉద్దేశపూర్వకంగానే ద్రోహం చేయాలన్న లక్ష్యంతో ఇటు జిల్లా ఉన్నతాధికారులకు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా జర్నలిస్టులు తీరని అన్యాయానికి గురవుతున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల స్వేచ్ఛ హక్కులను కాలరాసే అధికారం ఏ ఒక్కరికి లేదన్న విషయాన్ని గుర్తుతెరగాలని సూచించారు. ఇప్పటికైనా డిపిఆర్ఓ తీరు మార్చుకోకపోతే టీయూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు సంఘం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, టౌన్ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్, కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు రాజు గౌడ్, కల్వకుర్తి అధ్యక్షులు కాస్తూరి శ్రీనివాసులు, అచ్చంపేట సాయిబాబా అన్ని నియోజకవర్గ, జిల్లా కార్యవర్గ సభ్యులు, తాలుకాల కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీ మార్గం అనుసరణీయం వరంగల్ సిపి

### మహాత్మా గాంధీజీకి ఘన నివాళి





**వరంగల్, అక్షిత బ్యూరో:** మహాత్మా గాంధీజి జన్మదినం సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో వారి చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ  శాంతి, సామరస్యం, సోదర భావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ విధులు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో  సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత,అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, సివిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## లోకేశ్వరంలో గాంధీజీకి ఘన నివాళి...



**లోకేశ్వరం, అక్టోబర్ 2 అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహ దాత ఎల్. రాంచందర్‌రావు, ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత గాంధేయ స్ఫూర్తిని అలవరచుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్. వెంకటేశ్వరరావుతో పాటు పలువురు పాల్గొన్నారు...

## రాయపోల్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు..

### గాంధీ మార్గంలో నడవాలి: ఎంపీడీవో నరసింహారెడ్డి.





**దుబ్బాక, అక్షిత ప్రతినిధి:** మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకొని రాయపోల్ మండల కేంద్రంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాయపోల్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో నరసింహారెడ్డి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, ఐక్యత మార్గాలను గాంధీజీ దేశానికి చూపించారని తెలిపారు. ప్రజలంతా ఐక్యంగా ఉంటే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలమన్నారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. వీటి ద్వారా భూగర్భజలాలు పెరగడంతో పాటు దోమలు, ఈగల వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను నివారించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసనపల్లి రాజు, ఉప సర్పంచ్ హనుమంతు రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, మహిళలు, ఆశా వర్కర్లు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల దరఖాస్తులకు ఆహ్వానం

### జాతీయ ఆరోగ్య మిషన్‌లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఆర్ సి నం./ఇ ఎస్ టి టి/ఎన్ ఎచ్ ఎం/2026,జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ ఎచ్ ఎం) కింద ఒప్పంద,ఔట్ సోర్సింగ్ విధానంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి, వరంగల్ జిల్లా పరిధిలో పనిచేయడానికి (38) వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నమణి. పోస్టుల ఖాళీలు, అర్హతలు, వయోపరిమితి, వేతనం, దరఖాస్తు వివరాలు జిల్లా కలెక్టర్ వరంగల్ వెబ్ సైట్ ద్వారా అందుబాటులో ఉన్నాయని. అర్హులైన అభ్యర్థులు పూర్తి చేసిన తమ నిర్దేశిత దరఖాస్తులను, అవసరమైన జిరాక్స్ పత్రాలను,500 రూపాయలు డిడి ని జత చేసి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం, వరంగల్ లో అక్టోబర్ 03.నుండి 09 అక్టోబర్ 2026 లోపు సమర్పించవలసినదిగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజిరెడ్డి తెలిపారు.

## బాల్య వివాహాలు లేని గ్రామంగా వేపూరు : అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** వేపూరు ను బాల్య వివాహాలు లేని గ్రామంగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ దేవసహాయం పిలుపునిచ్చారు. శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని వేపూరు గ్రామంలో జరిగిన గ్రామసభలో అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిర్మలలకు గ్రామపంచాయతీలో తీర్మానం చేయాలని సూచించారు. బాల్య వివాహాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాల్య వివాహాలు లేవని ధ్రువీకరణ పత్రం ఇస్తే ప్రభుత్వానికి పంపి, ప్రత్యేక ప్రోత్సాహకాలు అందేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి నాగరాజు, ఉప సర్పంచ్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి మురహరి చారి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత

### ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు అందరు సహకరించాలని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎస్టీపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య కోరారు.

మహాత్మాగాంధీ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భముగా కృషిభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన బిపిఇడి చదువుతున్న విద్యార్థి రాముడుగు నరేందర్ కు ఇరవైవేల రూపాయలు చెక్కు జ్ఞాపికను సీనియర్ పెన్షనర్ రామానుజ స్వామి ట్రస్ట్ సభ్యులు పరిశ లక్ష్మీరాజ్యంతో కలసి ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య అందజేశారు.ఈ

కార్యక్రమం లో ఎస్టీపిఏటి జిల్లా నాయకులు రాయల రవికుమార్ గుర్రాల శ్రీనివాసరావు కసపర్తి వెంకటేశ్వర్లు కొలికొండ శరత్ బాబు ఉడుగు వెంకటేశ్వర్లు కసపర్తి నాగప్రసాద్ వీవీరభద్రరావు యండిరహీముద్దీన్ వి.శివకుమార్ దేవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం

# గాంధీజీకి వినతి



**వరంగల్, అక్షిత బ్యూరో:** జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజె (ఐజెయు) జాతీయ కమిటీ ఆదేశానుసారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అక్టోబర్ 2, 2026 న జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ కార్యాలయం ఎదుట ఉన్న విగ్రహానికి పూలమాల వేసిజర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

జాతీయ కమిటీ తీర్మానం మేరకు నేడు "పనిచేస్తున్న పాత్రికేయుల డిమాండ్" దినంగా పాటించాలన్న పిలుపు లో భాగంగా జిల్లా కమిటీ విజవంతంగా నిర్వహించింది.జరిగిన కార్యక్రమాన్ని వివరిస్తూ జాతీయ కౌన్సిల్ మెంబర్ సంగోజు రవి మాట్లాడుతూ జర్నలిస్ట్ లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా సదుపాయం, ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ స్థాయి వైద్యశాలల్లో ఉచిత వైద్యాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

ముఖ్యంగా వరంగల్ తూర్పులో నిర్మాణం పూర్తయినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో ప్రజాప్రతినిధులు అధికారులు వహిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ జిల్లా యూనియన్ అధ్యక్షులు శ్రీరామ్ రాంచందర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న జర్నలిస్ట్ సమస్యలను తొలిగించే విదంగా జాతీయ, రాష్ట్ర నాయకుల అడుగులో అడుగు వేస్తూ జిల్లా కమిటీలు ముందుకు సాగుతున్నాయి అన్నారు. వరంగల్ జిల్లాలో అనేక సమస్యలతో సతమతమవుతున్న జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని అందులో భాగంగానే శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీకి జర్నలిస్టుల సమస్యలపై లిఖితపూర్వకంగా రాసి వినతి పత్రం సమర్పించామన్నారు.



ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె( ఐజేయు) ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కొడాటి గోపాల కృష్ణ,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు కందుల శ్రీధర్,ఉపాధ్యక్షులు జన్ను స్వామి, కూర్మ వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని సతీష్,చింతనూరి రాజు,బాధవత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పాషా,అక్రమ్,బాబర్, దేసు లక్ష్మణ్,కందుల శ్రీనివాస్,గాదె రవి,శీలం రమేష్, సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల మధు,ఎండి సయీద్,సామల సూర్య ప్రకాష్, వలిశెట్టి సుధాకర్,ఎలుగందుల అజయ్ చిన్నబాబు, చైతన్య సాజిద్ పాషా, నితీష్,అమీర్,చిట్టి బాబు,మురళి, రాజేందర్ తదితర జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

# అస్తమించిన "ఎర్ర సూరీడు కొమ్మిడి లక్ష్మారెడ్డి"

**మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి కన్నుమూత**

**గాంధీ జయంతి రోజున తుది శ్వాస**

**20 ఏళ్లు సర్పంచ్ గా ప్రస్థానం**

**ఆస్తులు అమ్మి గ్రామం అభివృద్ధి**

**అశ్రు నాయనాలతో విప్లవాభివందనాలు**

**నివాళులు అర్పించిన ప్రముఖ నేతలు**



**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి శుక్రవారం రోజున కన్నుమూశారు. దాదాపు 20 సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్ గా పనిచేసిన ఆయన గాంధీ జయంతి రోజున మరణించడం గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి లోను చేసింది. ఈ ఘటనతో గ్రామస్తులంతా కన్నీరు పెట్టుకున్నారు. కరుడుగట్టిన కమ్యూనిస్టు నేత రైతు సంఘాల కోసం కార్మికుల, కర్షకుల కోసం ఎన్నో ప్రజా ఉద్యమాలు చేశారు. 20 ఏళ్లుగా సర్పంచ్ గా పనిచేసిన ఆయన తన సొంత ఆస్తులను సైతం అమ్మి గ్రామాన్ని అభివృద్ధి చేశారు. ఇక్కడ ఇంకో విషయం ఏమిటంటే గ్రామంలో సర్పంచ్ గా పనిచేసిన కాలంలో నిర్మించిన పశు వైద్యశాల కానీ, పాఠశాల భవనం కానీ మరి ఇతర నిర్మాణాల పైన శిలాఫలకాలపై లక్ష్మారెడ్డి పేరు పెట్టుకోకపోవడం గమనార్హం.

**అలుపెరుగని మహోన్నత వ్యక్తి లక్ష్మారెడ్డి: జాన్ వెస్లీ**

అలుపెరుగని మహోన్నత వ్యక్తి కామ్రేడ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం పని చేసిన వ్యక్తి అని, అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి ఎంతోమందికి ఆయన ఉద్యమ స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అలాగే లక్ష్మారెడ్డి ఆశయ సాధనకు అందరం కలిసి పని చేయాలని అని తెలిపారు.

**నివాళులు అర్పించిన ప్రముఖ నేతలు**

మరణించిన పులిగిల్ల గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి యొక్క పార్థివ దేహానికి ప్రముఖ నేతలు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, బొంతల చంద్రారెడ్డి, చెరుపల్లి సీతారాములు, ఎండి జహంగీర్, వివిధ పార్టీల నాయకులు పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# చట్టాలపై వ్యవస్థలకు అవగాహన అవసరం

**పోక్సో కేసు నమోదు చేయక మీరంటే మీరని దాటవేస్తున్న వ్యవస్థలు**

**చైల్డ్ మ్యారేజ్ బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులు**

**వరంగల్ తూర్పు ప్రాంతంలో సంఘటన వ్యక్తిగత కారణాలతో ప్రజా సమస్యల పై పట్టింపులేని పాలకులు**




**వరంగల్, అక్షిత బ్యూరో :** వరంగల్ కమిషనరేట్ పరిధిలో మూడు నెలలుగా పోక్సో కేసు నమోదులో పోలీసుల వైఫల్యం బాధితులు తమకు అన్యాయం జరిగిందని తమకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని 1098 చైల్డ్ హెల్ప్ లైన్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వరంగల్, హనుమకొండ, అధికారుల చుట్టూ గత మూడు నెలలుగా తిరుగుతూ ఉన్న న్యాయం జరగడం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు.

వివరాల్లోకి వెళితే వరంగల్ తూర్పు నియోజకవర్గం గుడి బడి ప్రాంతానికి చెందిన మైనర్ బాలికకు మూడు నెలల క్రితం అదే ప్రాంతానికి చెందిన గతంలో వివాహమైన వ్యక్తి ఇదివరకే ఓ మైనర్ బాలికను వివాహం చేసుకొని పాక్సో కేసులో జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చి ఆ వచ్చిన సమయంలో మరో మైనర్ బాలికను వివాహం చేసుకున్నాడు. ఈ విషయమై బాధితురాలి తల్లిదండ్రులు, బంధువులు స్థానిక ఇంతేజార్గంజీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలని అప్పుడే తాము కేసు తీసుకుంటామని తెలిపారు. అదే రోజు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేయగా వారం గడిచాక సదరు చైల్డ్ లైన్ సిబ్బంది ఇంటికి చేరుకొని వివరాలు సేకరించారు. అప్పటివరకు అబ్బాయి ఇంట్లోనే ఉన్న మైనర్ బాలికను తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఇక్కడి వరకు సహకరించిన చైల్డ్ లైన్ అధికారులు మైనర్ బాలికకు జరిగిన అన్యాయం కు కేసును ముందుకు సాగనీయకుండా వివాహం ఎర్రగట్టుగుట్ట ప్రాంతంలో జరిగినదని కేసు హసన్పర్తి పోలీస్ స్టేషన్లో పెట్టాలని చైల్డ్ లైన్ అధికారులకు సూచించారు.

**కనీసం ఎఫ్ఐఆర్ చేయని పోలీస్ చట్టాలు**

అప్పటినుండి ఇప్పటివరకు అటు హసన్పర్తి పోలీసులు వరంగల్ ఇంతేజారీ గంజ్ పోలీసులు కేసును నమోదు చేయకుండా సమయం గడుపుతున్నారు. వరంగల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కూడా సదరు పోలీసు అధికారులను ఎన్నిసార్లు విన్నవించిన వారు స్పందించడం లేదని కమిటీ చైర్ పర్సన్ లు వసుధ, అనిల్ చంద్రావు తెలుపుతున్నారు. సంఘటన పూర్వపరాలు నమోదు చేసుకొని జీరో ఎఫ్, ఐ,ఆర్ నమోదు చేసి బాధితులకు న్యాయం చేయవలసిన చట్టం ఈ రకంగా బాధితులను తిప్పుకోవడం సమంజసం గా లేదని బాలల హక్కుల సంఘం నేతలు ఆవేదన చెందుతున్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు తెలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లిన సంఘటననే మూడు నెలలు గడిస్తే బాధితులకు న్యాయం జరగకపోతే ఇక పోలీస్ స్టేషన్ దాకా రాని సంఘటనలు అనేకం దీనిపై పోలీస్ శాఖ తక్షణం స్పందించి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక ఉద్యమకారులు పోలీస్ శాఖకు తెలియజేస్తున్నారు.

**ప్రాంత ప్రజలు అన్యాయాలకు గురైతున్న,తీరికలేని ఈ ప్రాంత పాలకులు**

వరంగల్ తూర్పు ప్రాంతంలో జరిగిన ఈ సంఘటనను గురించి పట్టించుకునే నాధుడు లేడు ఎమ్మెల్యే,ఎంపీ, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులు వారి సొంత కార్యక్రమాల్లో బిజీ బిజీగా ఉంటున్నారు. ఎవరికి చెప్పుకుందాం అన్న వరంగల్ తూర్పు లో అందుబాటులో ఉండరు తూర్పు ప్రాంతం ప్రజలు అదృష్టవశాత్తు హక్కులు న్యాయం పొందాలే తప్ప తూర్పు ప్రాంత ప్రజల తరఫున మాట్లాడే నాధుడే లేడు ఈ సంఘటన నిట్టనిలువుగా నిలుస్తుంది సామాజిక ఉద్యమకారులు బంధువులు వ్యవస్థలు ఈ విషయాన్ని ఎన్ని సార్లు విన్నవించిన కనీసం జీరో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయని పోలీస్ శాఖ ఇప్పటికి బాధితురాలికి న్యాయం చేయలేని ఈ వ్యవస్థలు పోక్సో యాక్ట్ 2012 ప్రకారం సంఘటన జరిగిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ సంఘటన ఎక్కడ జరిగిన ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాధితురాలి తరఫున ధైర్యం చెప్పవలసిన అవసరం ఉన్నప్పటికీ బాధితులనే బెదిరిస్తున్న వైనం స్పష్టంగా కనిపిస్తుంది. దీనిపై ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్లు స్పందించి సదరు ఎస్టీ మైనర్ బాలిక కు జరిగిన అన్యాయంపై న్యాయవిచారణ చేసి తక్షణ న్యాయ సహాయం అందించాలని సామాజిక ఉద్యమకారులు కోరుతున్నారు.

# బిసిల వెనుకబాటుతనానికి కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపిలే కారణం

**అక్టోబర్ 9న అదిలాబాద్‌లో బహుజన రాజ్యాధికార సంకల్ప సభను విజయవంతం చేయండి**

**బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జి అడ్వకేట్ నిషాని రామచంద్రం**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో :** భారత దేశం లో మెజారిటీ ప్రజలైన బిసి ల వెనుకబాటు తనానికి కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లే కారణమని అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షీరామ్ గారి 20 వర్ధంతి సందర్భంగా బహుజన రాజ్యాధికార సంకల్ప సభ గోడ పత్రిక ను స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సిరిసిల్ల జిల్లా నుండి అదిలాబాద్ లో జరిగే వర్ధంతి సభ కి వేలాది రావాలని ప్రజలను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ లు బిసిలను అన్ని రంగాల్లో వెనక్కి నెట్టాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. విద్య ఉద్యోగ రాజకీయాల్లో తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. రాజ్యాంగం అమలు అయిన నుండి నలభై మూడు ఏండ్ల పాటు బిసి లకు ఏ రంగం లో కూడ రిజర్వేషన్లు అమలు కాకుండ కుట్ర చేసిన మనువాద పార్టీ లు అన్నారు. మాన్యవర్ కాన్షీరామ్ గారి పోరాటం వల్ల మండల్ కమీషన్ అమలు అయ్యిందని తద్వారా బిసిలకు రిజర్వేషన్లు అందాయని అన్నారు. రాజకీయాల్లో సమాన అవకాశాలు ఇవ్వకుండా కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకున్నారు అన్నారు. అందుకే మాన్యశ్రీ కాన్షీరాం గారు బివిస్పీ ని పెట్టి జనాభా ప్రాతిపదికన టికెట్లు ఇచ్చారని అన్నారు. కనీసం పంచాయితీ కి కూడ ఎన్నిక కానీ బిసిలను చట్టసభలకు పంపిన నాయకుడు కాన్షీరామ్ అని అన్నారు. ఈ జిల్లా లో అన్ని పార్టీ లు బిసిలకు చేనేత లకు అన్యాయం చేస్తున్నాయి అని అన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు వలస పోతున్నారు అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలను చట్టసభల్లోకి పంపాలనే లక్ష్యంతో బీఎస్పి పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజమపిలను రాజకీయంగా సమాది చేయలని పిలుపునిచ్చారు. నెరెల్ల దళితులకు కెటిఆర్ అన్యాయం చేస్తే , కాంగ్రెస్ బిజెపి లు వారిని రాజకీయంగా వాడుకొని వారు అధికారం లోకి వచ్చాక కూడ వారికి న్యాయం జరుగలేదని అన్నారు. బీఎస్పీ ద్వార మాత్రమే సమాజం లో అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు.

## బెక్కెర గ్రామంలో బాలల రక్షణపై అవగాహన

**గ్రామ సర్పంచి సర్పంచ్ బీమమ్మ**




**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం బెక్కెర గ్రామంలో గ్రామ సర్పంచ్ బీమమ్మ అధ్యక్షతన బాలల రక్షణపై అవగాహన సభ నిర్వహించారు. పంచాయతీ కార్య దర్శి నరేందర్, ఎన్జీవో ప్రతినిధి ఎం.శ్రీనివాసులు పాల్గొన్నారు. బాల్య వివాహాలు, పిల్లలను బడికి పంపకుండా పనులకు పంపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సమస్యలుంటే 1098కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్‌లో గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ దేశానికి అందించిన సేవలను అహింసా మార్గంలో స్వాతంత్ర్య సాధన కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా పాక్స్ చైర్మన్ వడ్డే నారాయణరావు ఆర్టీఏ మెంబర్ గజ్జేల వెంకన్న సిటీ అర్బన్ అధ్యక్షులు దీపక్ చౌధరి జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య వన్ టౌన్ బ్లాక్ ఇన్‌చార్జ్ బాలగంగాధర్ తిలక్ మహిళా నాయకులు డివిజన్ నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేదినేనీపల్లి గ్రామంలో గ్రామ సభ

**గ్రామంలో చేపట్టవలసిన ఉపాధి పనుల లిస్టు తయారు**

**గ్రామ సర్పంచ్ గౌసుద్దీన్**




**నాగర్కర్నూల్ అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని దేదినేనీపల్లి గ్రామంలో శుక్రవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ గ్రామ సర్పంచ్ గౌసుద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో ఉపాధి హామీ పనుల నుండి ఏ పనులు చేయాల్సి ఉంటుంది. ఎంత నిధులు మంజూరు కావాలి. అనేది తయారు చేశారు. అదేవిధంగా గ్రామ ముఖ్య చిత్రం, వేశారు. ఆ చిత్రపటం ద్వారా ఏ ఏ సమస్యలు ఉన్నాయి. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు. గ్రామంలో ఉన్న పాఠశాల గుడి వాటర్ ట్యాంక్ అంగన్వాడీ సెంటర్ తదితర ప్లేసులు గుర్తించారు. అనంతరం చేయాల్సిన పనులు గురించి చిత్రపటం ద్వారా గుర్తించారు. అనంతరం గ్రామ అభివృద్ధికి ఏ ఏ పనులు చేయాలి, నిధులు తదితర విషయాల గురించి చర్చించారు. గ్రామ సమస్యలు పరిష్కార దిశగా సభకు వచ్చిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఇంకా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సర్పంచ్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ నిర్మాణం మన లక్ష్యం

**బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాదాసు రాజు**



**వరంగల్, అక్షిత బ్యూరో:** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న (సేవా సంకల్ప అభియాన్) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు మాదాసురాజు ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఉర్సు ప్రసూతి ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఎస్సీ మోర్చా వరంగల్ జిల్లా ఇన్చార్జ్ కుసుమ సతీష్ మాట్లాడుతూ పరిశుభ్రత కేవలం ఒక కార్యక్రమం కాదనీ ప్రతి ఒక్కరి బాధ్యతనీ స్వచ్ఛమైన సమాజం కోసం మనమంతా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మాదాసు రాజు మాట్లాడుతూ మన దేశాన్ని పరిశుభ్రంగా సుందరంగా తీర్చిదిద్దేందుకు మనమంతా కలిసికట్టుగా అడుగులేద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, అంకాల జనార్ధన్ మాచర్ల దీన్ దయాల్, తాళ్లపల్లి అర్జున్ గౌడ్, కూచన క్రాంతి, టేకుమట్ల రేణుక,కర్నే రవీందర్, మోహన చారి షేర్ల అనిల్, పోలేపాక జనార్దన్ ,సుదర్శన్, లింగమూర్తి, ప్రవీణ్, ప్రవీణ్,రవి,వాసుదేవ్, స్వరూప ,లావణ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గాంధీజీ ఆశయాల బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి: కాంగ్రెస్ నాయకులు**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ.. సత్యాగ్రహం, అహింసా మార్గాల ద్వారా దేశ స్వాతంత్ర్య సాధన కోసం మహాత్మా గాంధీజీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

మహాత్మా గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తోందని వారు తెలిపారు. గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేల్పుల స్వరూప, గడ్డం నరసయ్య, చొప్పదండి ప్రకాష్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, కౌన్సిలర్లు కూరపాటి శ్రీశైలం, లింగంపల్లి గంగరాజు, బొద్దుల శ్రీనివాస్, ఆడెపు ప్రసాద్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**గ్రామానికి కావలసిన అన్ని వసతులు సమకూరుస్తాం**

**అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** గ్రామానికి కావలసిన అన్ని వసతులు సమకూరుస్తామని అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం అన్నారు శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గంలో వేపూరు గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా సర్పంచి నాగరాజు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా దేవ సహాయం మాట్లాడుతూ వికసిత్తు భారత్ జి రాం జి, గ్రామపంచాయతీ ప్రణాళిక ప్రకారం గ్రామానికి కావలసినవి గ్రామ సర్పంచి నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదనపు తరగతి గది మంజూరు చేయాలని. చెరువుకుంటలకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ నుండి నీళ్లు వచ్చే విధంగా చూడాలని. గ్రామానికి ప్రజలు వ్యవసాయ ఉత్పత్తులు పండించిన ధాన్యం నిలువ చేసుకోవడానికి గోదాం సెంటర్ మంజూరు చేయాలని, ఇంకుడు గుంతల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని, జాబ్ కార్డ్ లేని వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని, గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు కొందరికి మాత్రమే వస్తున్నాయి కొందరికి రావడంలేదని, గ్రామంలో ఉన్న ప్రజలు గొర్రెలు, పశువులు, ఉన్నాయని వాటికి సెట్స్ నిర్మాణం చేపట్టాలని, గ్రామంలో మురికి కాలువ నిర్మాణం స్కూల్ నుండి చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని. వివో బిల్డింగ్ మధ్యలో నిలిచిపోయిందని విధులు మంజూరు చేయాలని. గ్రామంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని పరిష్కరించ దిశగా కృషి చేయాలని, అడిషనల్ కలెక్టర్ దృష్టికి సర్పంచ్ నాగరాజు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం మాట్లాడుతూ:- గ్రామానికి కావలసినవి నా దృష్టికి తీసుకు వచ్చినవి సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేసి అధికారులు గ్రామానికి వచ్చి నివేదిక తయారుచేసి కలెక్టర్ గారికి అందజేసి వెంటనే మంజూరు చేస్తానని హా మీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నాగరాజు, ఉప సర్పంచ్ కృష్ణయ్య, ఎంపీడీవో గీత, ఏ డి ఏ మంజుల, ఏవో సురేష్, హార్టికల్చర్ శివ లీల, గ్రామపంచాయతీ కార్యదర్శి మూ రహర చారి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆశ కార్యకర్త, గ్రామంలోని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జరగబోయే రెండు ఎం,ఎల్,సి ఎన్నికలలో బిజెపి అభ్యర్థులదే ఘన విజయం



**కోదాడ అక్షిత ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ,ఉమ్మడి నల్లగొండ-వరంగల్ -ఖమ్మం పట్టుభద్రుల నమోదు కన్వీనర్ రుక్మారావు ముఖ్య అతిధిగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొబ్బా భాగ్యరెడ్డి ఈరోజు బీజేపీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి నల్లగొండ-వరంగల్ -ఖమ్మం పట్టుభద్రుల నమోదు కన్వీనర్ అక్కిరాజు యశ్వంత్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు సెంటర్ ను ప్రారంభించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులను అందరినీ బీజేపీ కార్యకర్తలు ఓటర్లు గా నమోదుకు కృషి చేయాలని కోరారు, అదేవిధంగా బొబ్బా భాగ్య రెడ్డి ప్రసంగిస్తూ జెన్ జీ ఓటర్లు అందరూ జాతీయ వాదుల పక్షాన ఉన్నారని,ఏ రాష్ట్రం లో ఏ యూనివర్సిటీ లో ఎన్నికలు జరిగినా జెన్ జీ లు జాతీయవాదులను గెలిపిస్తున్నారని,ఈ సారి ఉమ్మడి నల్లగొండ-వరంగల్ -ఖమ్మం పట్టుభద్రుల నియోకవర్గంలో గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బానోత్ సీత , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కటకోజు నాగేంద్ర చారి , జిల్లా కార్యవర్గ సభ్యుల మస్తాన్ రెడ్డి , పట్టణ బిజెపి అధ్యక్షులు గోదేశి లక్ష్మణ్ , జిల్లా కౌన్సిల్ నెంబర్ సాతులూరు హనుమంతరావు , జిల్లా కౌన్సిల్ నెంబర్ కృష్ణ ప్రసాద్ , అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట సతీష్ , నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు , మునగాల మండల అధ్యక్షులు మైలర్ శెట్టి నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి జెల్లా జనార్దన్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకులు అంబాల నరేష్ , బీజేవైఎం జిల్లా నాయకులు అనంతుల సతీష్, జిల్లా దళిత మోర్చా కార్యదర్శి పిడతల శంకర్ , జిల్లా సీనియర్ నాయకులు కొండ్ల రవి , పట్టణ ఉపాధ్యక్షులు కీతా శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి వనం నాగేశ్వరావు , పట్టణ కోశాధికారి కనమర్లపూడి శ్రీహరి,గంగిరెడ్డి రాకేష్ రెడ్డి గారు,గిరిజన మోర్చా నాయకులు బాదావత్ రమేష్ నాయక్, ఓటర్ నమోదు సెంటర్ ఆపరేటర్ మేకపోతుల దినేష్ , తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమగ్రాభివృద్దే ప్రధాన అజెండా :సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** గ్రామ సమగ్రాభివృద్దే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు అధికారులతో కలసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు పంచాయతీ పాలకవర్గం చేపడుతున్న పనులకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అందుకు గ్రామంలో దాతలు సహకారం అవసరమని తెలిపారు. గ్రామాభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలని కోరారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాన్ని పూర్తిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.ప్రతి గ్రామ సభకు గ్రామ పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.హాజరు కాని వారిపై పై అధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్,ఏపీఓ శ్రీనివాసరావు,పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్టర్ పద్మజ, సీఈఓ కిరణ్ కుమార్,పల్లె దవఖాన డాక్టర్ హరినాథ్, ఏఈఓ వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనిషా ప్రదీప్,మామిడి రామకృష్ణ, నాగారపు సరస్వతి రాము,బాణాల సతీష్ కుమార్,కాసాని శైలజ సతీష్, కాసాని మాధవి గోపినాద్,షేక్ నాజియా రియాజ్,గ్రామ పెద్దలు పందిరి వెంకటరెడ్డి,గుండు శీనివాస్,చిల్లంచర్ల సత్యనారాయణ,కాసాని వెంకన్న,పల్లపు శ్రీనివాస్,బెల్లంకొండ సత్యనారాయణ, లావూరి బాలాజీ,వందనపు సూరిబాబు,జలీల్,గుండు విజయ రామారావు,దున్నా అర్జున్,గుండు వెంకన్న,కాసాని శివకృష్ణ శ్రీరాముల శ్రీనివాస్,దేవరంగుల వీరన్న,గుంజా తిరుమలేష్, పందిటి నవీన్ కుమార్, కాసాని వెంకటేష్, ఏఎన్ఎం లు రాధా,సుజాత, అంగన్వాడీ టీచర్లు కవితా, స్వర్ణ కుమారి,కొండలమ్మ, శకుంతల,ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ,ఆశా కార్యకర్తలు సునీత, సైదమ్మ, శ్రీలక్ష్మి,వివోలు లావణ్య,ఉమా,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..